ప్రజాశక్తి

Vol. 1, no. 252

(Aug. 18, 1946)

బెజవాడ, 1946

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 252

(Aug. 18, 1946)

Bejavāḍa, 1946

Record no. 683

Regd. No 4486

పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 1] బెజవాడ 18—8—46 ఆదివారం [సంచిక 252

ఏ బ్రాంచి సంఘం సమ్మెను ఆపరాదు

బెజవాడ, ఆగస్టు 17

కొన్నిచోట్ల స్థానిక [illegible] లు బ్రాంచి సంఘంతో సంప్రతిస్తూ రాజీకి ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఏ స్థానిక బ్రాంచికీ కూడ రాజీచేసుకొనే హక్కులేదు. రాష్ట్ర సమ్మెకమిటీయే యీ విషయాల్లో నిర్ణయము యివ్వాలి. రాష్ట్ర సమ్మెకమిటీ నిర్ణయము యిచ్చేవరకు అన్ని బ్రాంచికమిటీలు సమ్మె పోరాటాన్ని సాగించాలని విజ్ఞప్తి చేస్తూ హెచ్చరిస్తున్నాము.

సి. వి. కె. రావు; ఎస్. వి. రత్నం,

(కేంద్ర సమ్మెకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు)

బెజవాడలో 61 మంది కార్మికుల అరెస్టులు

మునిసిపల్ కార్మికులపై దాడి

బెజవాడ : ఆగస్టు, 17

నిన్న జాయింటు మేజిస్ట్రేటు జారీచేసిన 144 వ సెక్షను ధిక్కరిస్తూ, మునిసిపల్ కార్మికులు నేటి వుదయం దళాలుగాబయల్దేరి పికెటింగు ప్రారంభించారు.

ప్రథమ దళాన్ని పోలీసులు యిస్లాంపేటలో జండాచౌక్ వద్ద లాఠీచార్జిచేసి, అరెస్టుచేసారు. తర్వాత మరొక దళాన్నిగూడ లాఠీచార్జి చేసారు. మొత్తం అరెస్టులు 61; ఇందులో స్త్రీలు 14. అనేకమందికి తీవ్రంగా గాయాలు తగిలాయి. ఇద్దరు స్పృహతప్పి పడిపోయారు. యిద్దరిని కీళ్ళు విరిగేటట్లు కొట్టారు.

రిజర్వుదళాల కాపలాతో సాధారణ పోలీసులు యీ లాఠీచార్జి చేశారు. కార్మికులు పట్టుదలతో కార్యక్రమాన్ని సాగించ సిద్ధంగా వున్నారు.

అరెస్టు అయినవారికి భోజనాలు పెట్టమని ఒత్తిడి తీసుకురాగా [illegible] మధ్యాహ్నం 2 గంటలకు వారందరినీ విడుదలచేసారు. స్పృహ [illegible] వారు : (1) వడ్డాది కుంచయ్య, (2) ఘూపతి పీరయ్య. [illegible] దెబ్బ తగిలింది.

కలకత్తాలో 200 మరణాలు

1500 మందికి గాయాలు

లీగ్ "ప్రత్యక్షపోరాట దినం" నాడు

కలకత్తా, ఆగస్టు 17

పాకిస్తాన్ సంపాదనకు "ప్రత్యక్ష పోరాటం" ప్రారంభించవలసి యుంటుందని, అందుకు ముస్లిములను సంసిద్ధం చేయవలసిందనీ, అఖిలభారత ముస్లింలీగ్ తీర్మానించింది. ఈ తీర్మానాన్ని ముసల్మానులలో విరివిగా ప్రచారంచేసేటందుకు ఆగస్టు 16 [illegible] సభలు జరపమని ఆదేశించిదిం.

[illegible], ఆగస్టు 16

[illegible] 11 గంటలవరకు వచ్చిన వివరాలనుబట్టి మొత్తం 00 మంది దొమ్మీలలో చనిపోయారు; 900 మందికి గాయాలు తగిలాయి.

ఈవేళ ఉదయం కలకత్తా జిల్లా ముస్లిం లీగు కార్యదర్శి [illegible] "ప్రత్యక్ష పోరాట దినోత్సవ" జరపవలసిందని ముస్లిం ప్రజలకు ఆదేశిస్తు హెచ్చరిక చేశాడు. ఎవరిమీదా బలప్రయోగం చేయ వద్దని విజ్ఞప్తి చేసింది. అయినా, హిందువులకు - ముస్లింలకు మధ్య చాల ప్రాంతాల్లో తీవ్ర ఘర్షణలు, దొమ్మీలు జరిగాయి.

ధరంతోలాలో, రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యాలయంమీద, ముస్లింగుంపులు రాళ్లు ఎక్కువగా విసిరారు.

సమీపంలో ఉన్న దుకాణాలను లూటీ చేశారు. కొన్ని యిండ్లమీదపడి రాళ్ళువిసిరారు వీధుల్లోను, సందుల్లోను, హిందూ ముస్లింలు కత్తులతో పొడుచుకున్నారు.

బస్సులు, ట్రాములు నడవకుండా, ఆగిపోయాయి.

పట్టణంలో శాంతిని కాపాడేటందుకు మిలిటరీ దళాలు వచ్చాయి.

సాయంత్రం బెల్గాచియారోడ్డుపై ఉన్న షాపులను ముస్లింలు దోచుకున్నారు. దండంలో ఒక హోటలుమీదపడి కొల్లగొట్టారు. తత్ఫలితంగా జరిగిన కొట్లాటలో 20 మందికి గాయాలు తగిలాయి.

బెంగాల్ అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకుడు కిరణ్ శంకరాయి గవర్నరు వద్దకు పరుగెత్తాడు. తీవ్ర పరిస్థితులు ఏర్పడ్డాయనీ, వెంటనే శాంతి భద్రతలు నెలకొనేటట్లు చూడవలసిందనీ, కోరాడు. మిలిటరీని పంపుతున్నానని గవర్నరు జవాబుచెప్పాడు.

లాక్ మార్కెట్టులో గుంపులు నాలుగు షాపులమీదపడి దోచుకున్నారు. కొట్లాటలో చాలమందికి గాయాలు తగిలాయి. మిలిటరీవచ్చి తుపాకులు కాల్చారు.

డాక్టరు బి. సి. రాయి (కాంగ్రెసు)గారి యింటికికూడా దుండగీండ్రు నిప్పంటించారు. ఆయన ఊళ్ళోలేరు. ఫర్నిచరు అంతా నాశనమయింది. డాక్టరు రాయి మలయా భారతీయులకు వైద్యసహాయం కొరకువెళ్ళి కొన్ని వారాలక్రిందటుండి, ఈమధ్యనే ఇండియాకు తిరిగివచ్చారు. ఆ వైద్యదళం తాలూకు ఆస్తి అంతా భస్మీపటలమైంది.

మరొకగుంపు బెల్గాచియా రోడ్డుమీదున్న షాపులను, ఒక పెద్ద బట్టల దుకాణాన్ని దోచుకుంది. తరువాత ఒక హిందూదేవాలయంమీద పడ్డారు. పోలీసులువచ్చి శాంతిని కాపాడారు. బెల్గాచియా బజారులో కూడా చాలకొట్లులూటీ చేయబడ్డాయి.

సాయంత్రం అయేసరికి, గాయాలు తగిలినవారి సంఖ్య హెచ్చింది. 56 మంది చనిపోయారు. 750 మందికి దెబ్బలు తగిలాయి. 115 మందితో పనిచేసే ఇండియను నేషనలు అంబ్యులెన్సు దళంవారు కొందరికి చికిత్స చేశారు. కొందరిని, ఆసుపత్రులకు పంపించారు. చాలామందికి, వెనుకనుంచి పొడిచిన కత్తిపోట్లు ఉన్నాయి.

రెడ్ క్రాస్ సొసైటీవారు సాయంత్రం 7—30 వరకు 261 మందికి చికిత్సచేశారు. వీరిలో 20 మంది చనిపోయారు.

"ఆనంద బజార్ పత్రిక," హిందుస్థాన్ స్టాండర్డ్" పత్రికల (కాంగ్రెసు) కార్యాలయాలమీదకూడ ముస్లింగుంపులు దాడి చేశాయి. రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యాలయంమీద చాలాసార్లు రాళ్ళు రువ్వారు. కొంత ఆస్తి నష్టమైంది.

కలకత్తా మేయరు రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శితో కలిసి, దొమ్మీలు జరిగిన ప్రాంతాలు పరిశీలించివచ్చారు. ఉద్రిక్తులైన ప్రజల్ని శాంతపరచడానికి ప్రయత్నించారు.

(మిగతా 2 వ పేజీలో)

మద్రాసు కార్పొరేషన్ కార్మికుల సమ్మె

మదరాసు, ఆగస్టు 16

మదరాసు కార్పొరేషన్ కార్మికుల సమ్మె 4 రోజులుగా నడుస్తున్నది.

కార్మికుల ప్రతినిధులు మంత్రిని కలుసుకున్నారు రాజీ కుదరలేదు. తాత్కాలికంగా తమకు సౌకర్యాలు ఇచ్చేవరకు సమ్మెను ఆప వీలులేదని కార్మిక ప్రతినిధులు మంత్రికి తెలియ చేశారు.

మిలటరీ గుమాస్తాల సమ్మె

జబ్బల్పూర్, ఆగస్టు 15

మిలటరీ (అకౌంటుశాఖ) గుమాస్తాలు వెయ్యిమందికి పైగా ఈరోజు సమ్మె ఆరంభించారు. [illegible] భూమిలో వారందరు సభ చేశారు. జీతాలు పెంచాలని, పనినుండి ఎవరిని తొలగించరాదని వారు ప్రభుత్వాన్ని కోరారు.

అలహాబాదులో

అలహాబాదులో ఉన్న మిలిటరీ (అక్కౌంటు) గుమాస్తాలు ఈరోజు సమ్మె మొదలుపెట్టారు.

గ్లాసు ఫ్యాక్టరీ సమ్మె

జబ్బల్పూరులోని గ్లాసు ఫ్యాక్టరీ కార్మికులు విన్నటిమండి సమ్మెచేస్తున్నారు. 40 మంది కార్మికులను ఫ్యాక్టరీ యజమానులు పనినుండి తొలగించినందువల్ల కార్మికులు అందుకు అసమ్మతి తెలుపుతూ సమ్మెచేస్తున్నారు.

ఢిల్లీ కమ్యూనిస్టుల అరెస్టు

సమ్మెలు నడిపినందుకు

ఢిల్లీ, ఆగస్టు 15

స్థానిక పోలీసులు యీవేళ నలుగురు కమ్యూనిస్టు నాయకుల్ని అరెస్టు చేశారు. కామ్రేడ్స్ వై. డి. శర్మ (ఢిల్లీ రాష్ట్ర ట్రేడుయూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు) మహమ్మద్ యామిన్ (ఎలెక్ట్రిక్ సప్లయి కార్మిక సంఘాధ్యక్షుడు), షకేల్ అహమ్మద్, [illegible] శర్మ (పి. డబ్ల్యు. డి. కార్మికసంఘం అధ్యక్షుడు), అరెస్టు చేయబడ్డారు.

ఈమధ్య ఢిల్లీలో జరిగిన సమ్మెల సందర్భంలో వీరిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

బియ్యం రేషన్ తగ్గదు

ఆహారమంత్రి ప్రకటన

మదరాసు, ఆగస్టు 16

ఇప్పుడే తక్కువగా ఉన్న 8 ఔన్సుల బియ్యం రేషన్ యింక తగ్గించము. అని ఆహారమంత్రి రాఘవమీనన్ విలేఖరులకు చెప్పాడు. రేషన్ తగ్గింపబడుతుందని తానన్నట్లు పత్రికలలో పడినవార్త అబద్ధమని రాఘవమీనన్ గారన్నారు.

లీగు ప్రత్యక్షపోరాటం తెస్తే ఎదుర్కొంటాం

వి లేఖరుల సభలో నెహ్రూ సమాధానం

బొంబాయి, [illegible]

లీగు తాత్కాలిక [illegible] కాదం చేయదని నెహ్రూ విలేఖరుల సభలో ప్రకటించారు. (నిన్నటి సంచికలో వివరాలు కొంతభాగ మిచ్చాము) ఆ సభలోనే నెహ్రూ కొన్ని ప్రశ్నలకు సమాధాన మిస్తూ ఇలా చెప్పారు.

"తాత్కాలిక ప్రభుత్వం, ఢిల్లీ అసెంబ్లీకి బాధ్యత వహించాలి. ఈ ప్రభుత్వం నూతన దృక్పధంతో దేశ విదేశ సమస్యలను పరిష్కరింప జూస్తుంది. అలా చేయటంతో తాత్కాలిక ప్రభుత్వానికి, బ్రిటిష్ [illegible] కి తగాదాలు ఏర్పడవచ్చును. ప్రస్తుతం ఉంటున్నా ఏవీ ప్రత్యేకించి [illegible]."

లీగు పోరాటం తెస్తే ఎదుర్కొవాలి

ప్రశ్న: కాంగ్రెసు అధికారంలో వుండగా లీగు ప్రత్యక్షపోరాటం ఆరంభిస్తే, లీగును అణచేందుకు కాంగ్రెసు ఉపయోగ పడదా?

నెహ్రూ: "లీగు ప్రత్యక్ష పోరాటం ఆరంభిస్తే, ప్రభుత్వం ఎదుర్కోవలసి వస్తుంది. వారితో సంధికి రావడమో, వ్యతిరేకించడమో చేస్తుంది. ఇక వేరే గత్యంతరం లేదు. ప్రభుత్వం బలిష్టంగా ఉంటే ప్రత్యక్ష పోరాటం పరాజయం పొందుతుంది. ప్రభుత్వ దుర్బలత్వంగా ఉంటే ప్రభుత్వమే పడిపోతుంది."

సంస్థానాలలో ప్రజాస్వామ్య [illegible]

[illegible] లలో తప్ప, సంస్థానాలు తాత్కాలిక ప్రభుత్వము క్రిందికిరావు. కాని, సంస్థానాలలో ప్రజాస్వామిక ప్రభుత్వ నిర్మాణాన్ని తాత్కాలిక ప్రభుత్వం అభిలషిస్తుంది, అందుకై ప్రయత్నిస్తుంది.

"కాంగ్రెస్ [illegible] కమిటీ తాత్కాలిక ప్రభుత్వం నిర్మించాలని నిశ్చయించింది. ఇది ప్రధానమైన [illegible] కాని తప్పు [illegible]. [illegible] కాబట్టి అఖిల భారత కాంగ్రెసు కమిటీకి తెలపకుండా [illegible] అంత్యనిర్ణయం [illegible] కాంగ్రెసు కమిటీదే. అయినా [illegible] కమిటీయే [illegible]."

చాలా చిక్కులున్నవి

"కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించేందుకు అంగీకరించినందువల్ల ఇంకా చాలా చిక్కులున్నవి. ఇంకా మేమేమీ నిశ్చితంగా తేల్చుకోలేదు. ఈ వైస్రాయి ప్రతిపాదన ఏదైనా కార్యరూపం దాలుస్తుందో లేదో మాకింకా నమ్మకంలేదు. ప్రభుత్వంలో కాంగ్రెసు చేరవలసి [illegible]. కాంగ్రెసు ప్రభుత్వ సంబంధాలగూర్చి వర్కింగుకమిటీ కొన్ని నిర్ణయాలు చేసింది.

"కాంగ్రె [illegible]

"తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణము రాజ్యాంగసభను విలవతం కేవలం [illegible] [illegible] అవిమిన ఆశయం [illegible] అంగీకరించాము

సమ్మెల విజృంభణ

"దేశంలో విజృంభిస్తున్న సమ్మెలు, [illegible] ఆర్థికజీవనంలో వచ్చిన నూతనమైన గొప్పమార్పులను సూచిస్తున్నవి. ఇవన్నీ మనం [illegible] [illegible] ఎదుర్కొవలసివస్తుందని తెలుపుతున్నవి." అంతర్జాతీయంగా [illegible] [illegible] ఆందోళన [illegible] ఇలాంటి [illegible] ఎదుర్కొనేందుకే ప్రభుత్వంలోకి పోతున్నామని నెహ్రూ చెప్పారు.

ప్రశ్న: భారత ప్రభుత్వం, ఇండొనీసియా రిపబ్లిక్కును గుర్తించ లేదని మీకు తెలుసునా?

నెహ్రూ: "ఇప్పటి భారత ప్రభుత్వం అంతర్జాతీయంగా బ్రిటిష్ ప్రభుత్వమే. రానున్న తాత్కాలిక ప్రభుత్వం సంగతి వేరు" అన్నారు.

నెహ్రూతో హుసేన్‌భాయ్ లాల్జీ సంప్రతింపులు

అహ్మదాబాదు [illegible] హుసేన్ [illegible] నెహ్రూను [illegible] ప్రభుత్వ నిర్మా [illegible] ముస్లిముల దృష్టి [illegible]

[illegible] వైఖరి ఏమిటి [illegible] అనంతరం [illegible]

[illegible] "సంస్థానాలకు, మిగతా భారత దేశానికి సమానంగా ఉన్న సమస్య [illegible] మూర్చాలి. అందుతోపాటు వానిపోరాట [illegible] పంపాలుకావాలి. [illegible] అంటున్నది.

లీగు పోరాటదినం

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం లీగ్ వాలంటీర్లుకూడా కాంతికాపాడ్డానికి ప్రయత్నించారు.

దారిలో పత్రాత, పరిస్థితి కొంత [illegible] చింది. కాని మళ్ళీ పోమ్మలు, కొట్లాటలు ప్రారంభమయాయి. [illegible] సంఖ్య 200

నెహ్రూ ఉదాసీనత

అహ్మదాబాదు, ఆగస్టు 17

కాంగ్రెసు అధ్యక్షుడు నెహ్రూ [illegible] వెళుతూ [illegible] [illegible] జరిగిన హత్యాకాండను గురించి [illegible] నెహ్రూకు చెప్పగా, ఆయన ఇలా అన్నారు.

కలకత్తాలో మాదిరిగా, కొద్దిమంది [illegible] లేనంతమాత్రాన, మా కార్యక్రమం ఆగిపోదు."

తాత్కాలిక ప్రభుత్వా సాగనీయ [illegible]

ఈవేళ ఢిల్లీ ముస్లిం [illegible] దినోత్సవం" జరిపారు. [illegible] మూయబడ్డాయి. [illegible] ముస్లిం విద్యార్థులు [illegible] జరిగిన బహిరంగసభ [illegible] మాట్లాడారు:

"లీగ్‌ను విడిచిపెట్టి [illegible] ప్రభుత్వం ఏర్పడితే, దాన్ని [illegible] మంది ముస్లిములు [illegible] ప్రభుత్వాన్ని ముస్లింలు [illegible].

మనం సంపూర్ణ స్వాతంత్ర్య [illegible] కున్నాం. అందుకై యుద్ధానికి [illegible] మవుతున్నాం. అనేక త్యాగాలు, [illegible] బాధలు మనం అనుభవించవలసి యుంటుంది. రక్త బలిదానానికి, [illegible] యుంటుంది."

ఇతర ప్రాంతాలలో

కరాచీ, అహమ్మదాబాద్, లాహోరు, ఆగ్రా, బల్లారి, పాట్నా, [illegible] మద్రాస్ కొలంబో మొదలైన నగరాలలో బ్రహ్మాండమైన ఊరేగింపులు, బహిరంగసభలు జరిగాయి. రానున్న పోరాటానికి ముస్లింలు తయారుగా ఉండవలసిందని లీగ్ నాయకులు ఉపన్యాసాలిచ్చారు. పాట్నాలో లీగ్ జెండాను ప్రతిష్ఠించేటప్పుడు జరిగినఘర్షణలో 7 గురికి గాయాలు తగిలాయి.

బొంబాయిలో జరిగిన బహిరంగసభలో ఫిరోజ్ ఖాన్‌నూన్ ఇలా ఉపన్యసించారు. "కాంగ్రెసు బ్రిటిష్ ప్రభుత్వ సహాయంతో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరిస్తే, [illegible] గొయ్యి తామే తవ్వుకున్నవారవుతారు. బ్రిటిష్‌వారు అధికారాన్ని హస్తగతం చేస్తారనుకోవడం పెద్ద భ్రమ."

అఖిల ఆసియా మహాసభ జరపడానికి నెహ్రూ ప్రయత్నం

బొంబాయి, ఆగస్టు 16

ప్రపంచ వ్యవహారాల భారత సమితి (ఇండియను కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ ఎఫైర్సు) సభలో, పండిత నెహ్రూ, అఖిల ఆసియా జరపాలన్న విషయంపై ఇలా అన్నారు.

"భవిష్యత్తులో భారతదేశం ఆసియా సమాఖ్యకు నిలయం కాగలదు. [illegible] అంతా ఒకే సమాఖ్యకాక [illegible] కాబట్టి ఇండియాలో జరుపదలచుకున్న ఆసియా మహాసభకు, ఆస్ట్రేలియా, న్యూజిలాండు లాంటి దేశాలను కూడా పిలవాలని [illegible].

వివిధదేశాల సంస్కృతుల [illegible] సంబంధం ఏర్పరచుకోవాలి. కేవలం [illegible] దేశాలనేకాక, మిగతా ఆసియా దేశాలను కూడా సభకు పిలవాలి.

సోవియట్‌తో సంబంధం పెట్టుకోవాలి

"భారతదేశం స్వతంత్రం అయినాక మొట్టమొదట, సోవియట్ [illegible] ఆసియా రిపబ్లిక్కులతోను [illegible] ఆసియా దేశాలతోను సంబంధం ఏర్పరచుకుంటుంది."

నెహ్రూ ఉపన్యాసం తర్వాత, సాధారణ చర్చ ప్రారంభమైంది. [illegible] అగ్నేయాసియా దేశాలను మాత్రమే [illegible] పిలవాలన్నారు. చైనాను కూడా [illegible] అన్నారు.

యమ్. ఆర్. మసాని [illegible] సోవియట్ రిపబ్లిక్కులనుకూడా పిలవరాదని అలా చేస్తే 'రష్యా సామ్రాజ్యవాదము' [illegible] సోవియట్ వ్యతిరేకను, తద్వారా అభ్యుదయ నిరోధక భావాలను వెల్లడించారు.

వీరి మాటలకు నెహ్రూ బదులు చెప్పారు. ఇలాంటి కుంటి కారణాలు చూపి కొన్ని దేశాలను వదిలివేస్తున్నట్లయితే అసలు మనం ఏ దేశాన్ని [illegible]. వాటితోపాటే కొమ, టర్కీ, ఈజిప్టు, [illegible]లనుకూడా పిలవాలి అన్నారు.

నైజాం పోలీసు దౌర్జన్యాలు

విచారణకమిటీ నియామకం

హైద్రాబాదు, ఆగస్టు 16

అకునూరు మాచిరెడ్డిపల్లెలో నైజాం పోలీసులు, జరిపిన దారుణచర్యలను గూర్చి ప్రముఖుల ప్రకటనలు ఇంతకు ముందు ప్రకటింపబడ్డాయి.

ఆ పోలీసు దురంతాలను విచారించేందుకు. నైజాం ప్రభుత్వం ఒకకమిటీని వేయ నిశ్చయించినట్లు తెలుస్తున్నది. ఆ కమిటీకి అధ్యక్షుడుగా హైకోర్టుజడ్జీపనిచేస్తారు. అధికారులూఅనధికారులు కూడ సభ్యులుగా ఉంటారట.

అధికలాభాలను అణచగలిగితే

పూనా, ఆగస్టు 16

ఒక మిలిటరీ అఫీసరువేసిన ప్రశ్నలూ గాంధీజీ సమాధానాలు 'హరిజన' ఆగస్టు 18 లో ప్రకటించబడ్డాయి. అందులో కొన్ని:

ప్రశ్న: —ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశంలో జనాభాకు చగినంత ఆహార ధాన్యాలు పండించలేదు. విదేశాలనుండి ఆహారం దిగుమతి చేసుకోవాలంటే, అందుకు ఇతర వస్తువులను తయ్యారుచేసి ఎగుమతి చెయ్యాలి. యంత్రాలు లేనిది అది సాధ్యం కాదుగదా?

గాంధీజీ: —పై ప్రశ్నలోని మొదటి వాక్యం పేరికాదు. భారతదేశం తనకు కావలసినంత ఆహారం పండించుకోగలదు. ఇందుకు కేంద్రములో జాతీయప్రభుత్వం ఏర్పడాలి. ఆ ప్రభుత్వం కర్తవ్య నిర్వహణ తెలిసి అధికలాభాలను, దొంగ మార్కెటును నిర్మూలించగలిగిఉండాలి. ముఖ్యంగా సోమరితనాన్ని రూపుమాపాలి.

మన దేశంలోని [illegible] మనసుపెట్టి పనిచేస్తే, ఏదేశంతోనైనా పోటీచేయవచ్చును. యంత్రరహిత దేశాలను దుర్బలమైనవని పేరుపెట్టి ఇన్నాళ్ళు పీడించారు. ఆ దేశాలు తమ శక్తిని గ్రహించాయి.

సిక్కుల నిర్ణయంపై తారాసింగు ప్రకటన

అమృతసర్, ఆగస్టు 16

సిక్కుల పంథిక్ బోర్డు రాజ్యాంగ సభలో ప్రవేశించ నిర్ణయించింది. అందుపై మాస్టర్ తారాసింగు ఒక ప్రకటన చేస్తూ ఇలా అన్నాడు: "సిక్కుల వ్యాకులు [illegible] అనే మేము అంగీకరించాము. రాజ్యాంగ సభలో సిక్కులు ఐక్యతతో పని చేయాలి. అక్కడ సిక్కుల కోర్కెలు సఫలం కాకపోతే ప్రత్యక్ష పోరాటం తప్పదు. అప్పుడా పోరాటానికి [illegible] చేకూరుస్తుంది.



ఆగస్టు 9 న విద్యార్థుల సమ్మెలు

★

క్రింది చిత్రం:

గుంటూరు ఎ. సి కాలేజీ వద్ద పికెటింగు. పోలీసులు వచ్చి బెదరిస్తున్నారు. × మార్కువున్న మనిషి దాసరి సుబ్బారాయుడు.



[illegible]



నానగెజిటెడ్ ప్రభుత్వోద్యోగులలో అసంతృప్తి జ్వాలలు

★

అనంతపురంలో జరిగిన ఊరేగింపు బహిరంగ సభల దృశ్యాలు





Edited, Printed & Published by Katragadda Rajagopalarao at the Prajasakti Press, Moghalarajapuram, Bezwada.
Consulting Editor: M. Chandrasekhara Rao

END OF ISSUE